మన్య ప్రాంత ఆచారాలు, సాంప్రదాయాలు కాపాడుకోవాలి

విశాలాంధ్ర-హుకుంపేట : మన్య ప్రాంతల్లో ఉండే ఆచారాలు, సాంప్రదాయలు కనుమరుగు కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉండాలని కాంగ్రెస్ పార్టీ అరకు ఎమ్మెల్యే అభ్యర్థి శెట్టి గంగాధరస్వామి పేర్కొన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురష్కరించు కొని మర్రి కామయ్య స్వగ్రామంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి గ్రామస్థులతో కలసి ర్యాలీ చేపట్టారు. మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, గిరిజన సంఘ, సీపీఎం కలిసి ఆదివాసీ దినోత్యవాన్ని నిర్వహించి మండల కేంద్రం వరకు ధింసా నృత్యంతో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్య ప్రాంతాల్లో గిరిజనుల ఆచారాలు కాపాడుకోక పోతే రానున్న కాలంలో అవి కనుమరుగైయే ప్రమాదం ఉండన్నారు. గిరిజన యువత తమ హక్కులపై, స్వాతంత్రం కోసం పోరాటాలు చేసిన వారి గుర్చి తెలుసుకోవాలని కోరారు ఈకార్యక్రమంలో సర్పంచ్ బేసు, కాంగ్రేస్ నాయకులు రామలింగం, జానకరావు, రామమకృష్ణ, గిరిజన సంఘ నాయకులు రామారావు, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీలే నిజమైన మానవతావాదులు

జిల్లాలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సం

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : ప్రకృతిలో మనం భాగం మాత్రమే పర్యావరణాన్ని కాపాడే ఆదివాసీలే నిజమైన మానవతా వాధులని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక ఇండోర్ స్టేడియంలో ఐటిడిఏ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సాన్ని నిర్వహించారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. అడవి బిడ్డల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. గిరిజన సామాజిక అవసరాలు వారికి తెలిసిట్లుగా ఎవరికీ తెలయదని అన్నారు. సుస్థిరత స్థిరత్వం గురించి గిరిజనులను చూసి నేర్చుకోవాలన్నారు. మానవత్వం గురించి ప్రపంచ స్థాయిలో చర్చలు జరిపినప్పుడు పర్యావరణాన్ని ఎవర రక్షిస్తున్నారో వారే మనవతా వాదులని నిర్ణయించారు. కమ్యూనిటీకి ఏమి కావాలో గిరిజనులకు తెలిసినంత ఎవరికి తెలియదన్నారు. ఆదివాసీలు అమాయకులు కాదన్నారు. మైదాన ప్రాంతంలో ఉన్న గిరిజనులు అమాయకులని అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు. ఆదివాసీల హక్కులు రక్షించ వలసిన అవసరం ఉందన్నారు. షెడ్యూలు 5 నిబంధనలు పక్కాగా అమలు చేయాలని అన్నారు. గిరిజన హక్కుల కోసం పోరాడుతున్న నేతలు షెడ్యూలు 5 ఉన్న హక్కులుపై అవగాహన కల్పించాలని చెప్పారు. ఇటీవల దుంబ్రిగుడ పాఠశాల సందర్శించినపుడు విద్యార్థులు ఏమౌతావని అడిగితే మాట్లాడ లేకపోతున్నారని అన్నారు.

పిల్లలకు సరైన ఆకాంక్షలు లేకపోవడం దురదృష్టకరం అన్నారు. గిరిజన ప్రాంతంలో అనేక విద్యా మౌలిక సదుపాయాలు ఉన్నాయన్నారు. ఈనెల లో మార్గదర్శి అనే కార్యక్రమాన్ని అమలు చేసి గిరిజన విద్యార్థులను చైతన్యవంతం చేస్తామన్నారు. గ్రామం నుండి మరో గ్రామానికి వెళ్లడానికి సరైన రహదారులు లేవన్నారు. సుమారు 950 గ్రామాలకు రోడ్లు లేవని అన్నారు. గత కలెక్టర్ వారధి అనే కార్యక్రమం పెట్టారని వచ్చే మూడేళ్లలో రోడ్లు, వంతెనలు నిర్మాణానికి చర్యలు చేపడుతున్నామన్నారు. టీచర్ అంటే విద్య గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్య అందించడానికి కార్యచరణ ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. మెరుగైన వైద్య సేవలు అందించడానికి చర్యలు చేపట్టామన్నారు. మూలికా వైద్యంపై అవగాహన లేకుండా వైద్యం అందిస్తున్నారని దాని వలన ప్రాణాపాయం ఏర్పడుతుంద న్నారు. మరణాలు లేకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ వైద్యం అందించాలని పేర్కొన్నారు. అందరి సూచనలు, సలహాలు, సమాచారం సేకరించి ఐటిడిఏ స్థాయిలో విజన్ స్టేట్మెంట్ రూపొందిస్తున్నా మన్నారు. జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో పనిచేసే అవకాశం వచ్చిందని గిరిజనాభివృద్ధికి సంక్షేమానికి కృషిచేస్తానన్నారు.

ఐటిడిఏ ఎట. వి. అభిషేక్ మాట్లాడుతూ మైదాన ప్రాంతానికి గిరిజన ప్రాంతానికి వ్యత్యాసం లేదన్నారు. గిరిజన హక్కులు, చట్టాలపై అవగాహన ఉండాలన్నారు. షెడ్యూలు 5 వలో ఉన్న హక్కులు తెలుసుకోవాలని అన్నారు. ఆదివాసీ జె ఎ సి కన్వీనర్ రామన్న దొర, మండల ఇంజనీరింగ్ అధికారి మాణిక్యం గిరిజన హక్కులుపై ప్రసంగించారు. వివిద పాఠశాలలకు చెందిన విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు అలరించారు. చొంపి గ్రామం గిరిజనులు చేసిన దింసా నృత్యం ఆకట్టుకుంది. విడివికె, ప్రకృతి వ్యవసాయంపై ప్రదర్శన స్టాల్సు ఏర్పాటు చేసారు. ముందుగా ఐటిడి ఏ కార్యాలయం ఆవరణలో ఉన్న అల్లూరి సీతారామరాజు, గాం మల్లుదొర, భగవాన్ బిర్సాముండా విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఆదర్శ కాఫీ రైతులు కూడపోతురాజు (దొడ్డిపల్లి) కొర్రా వెంకటరావు (గుర్రగరువు) పొంగి మహేష్, వి. బొంజుబాబు (గొడ్డుమామిడి) అంతర్జాతీయ కాఫీ అవార్డు

గ్రహీత కిల్లో అశ్వని (కప్పాడ) తదితర కాఫీ రైతులను అతిధులు చేతుల మీదగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గుమ్మలక్ష్మీపురం : ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా గుమ్మలక్ష్మీపురం మండలం భద్రగిరి వై టి సి వద్ద ఆదివాసీ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. గిరిజన సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం పూజలు నిర్వహించి అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న కురుపాం నియోజకవర్గం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి విద్యార్థులతో కలిసి నృత్యం చేశారు. అనంతరం గుమ్మలక్ష్మీపురం మండల ఆదివాసి సంఘ నాయకులు, గిరిజన ఉద్యోగులు, యువత తుడుము, డప్పులతో గిరిజన నృత్యాలు చేస్తూ వైటిసి నుండి గుమ్మలక్ష్మీపురం వరకు ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో గుమ్మలక్ష్మీపురం మండల గిరిజన సంఘ నాయకులు, ఉద్యోగులు, మేధావులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు మరియు యువత పాల్గొన్నారు.

జీ.కే వీధిలో మన్యం గాయకుడి 12వ పాట ఆవిష్కరణ

విశాలాంధ్ర-జీకే వీధి : మండలంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, గిరిజన సంఘాలు నిర్వహించిన ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలో మన్యం గాయకుడు దుద్దు సత్యనారాయణ తన 12వ పాటను ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుక సభలో జీ.కే వీధి సిఐలు అశోక్ కుమార్, అప్పలనాయుడు ఉప తాసిల్దార్ కుమారస్వామి ఉద్యోగ, ఉపాధ్యాయ గిరిజన సంఘాల నాయకులు చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మన్యం గాయకునికి దుస్సాలువ తో నాయకులు సత్కరించారు. ఈ కార్యక్రమానికి ప్రజలు అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

కొండారెడ్డి గ్రామాల్లో సోలార్ లైట్లు పంపిణీ

విశాలాంధ్ర-చింతూరు : ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా చింతూరు ఐటీడీఏలో జరిగిన కార్యక్రమంలో ప్రధానమంత్రి జన్ మన్ యోజన సోలార్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం చింతూరు ఐటిడిఏ పిఓ కావూరి చైతన్య, రాజమండ్రి ఏపీఈపిడీసీఎల్ సూపరిడెంట్ తిలక్‌కుమార్, ఏడిఇ చేతులమీదుగా జరిగింది. పరిధిలోని నాలుగు మండలాలలో మొత్తం 94 మంది కొండల పై నివసించే కొండ రెడ్డి లబ్ధిదారులకు ఈ సోలార్ స్టాండ్ ప్యానెల్స్ మరియు 5 బల్బులు. ఒక ఫ్యాన్. 2 స్విచ్ బోర్డ్లు. పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. మొట్టమొదటి సారిగా దేశం లోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో చింతూరు ఐటిడిఏ పరిధిలో ముందుగా ఈ స్టాండ్ సోలార్ సెట్‌లు పంపిణీ చేయటం జరిగిందని తెలిపారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

క్రాస్ మినిస్ట్రీస్ ట్రస్ట్ డైరెక్టర్ డా.బి, జేమ్స్ భాస్కర్ సహకారం

పాస్టర్ కృపారావు ఆధ్వర్యంలో 300 కుటుంబాలకు సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : ఇటీవల శబరి గోదావరి వరదలు కారణంగా వి.ఆర్.పురం కూనవరం చింతూరు, ఏటపాక మండలాలలోని పలు గ్రామాలలో వరదలకు జలమాయమైనాయి. మరి కొన్ని గ్రామాలకు రాక పోకలు స్తంభించి అంతరాయం ఏర్పడింది. ఒక ప్రక్క వరద మరో పక్క ఎడతెరుపు లేని వర్షంలో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు అని గుంటూరు వాస్తవ్యులు డా.బి.జేమ్స్ భాస్కర్ వార్తలు ద్వారా తెలుసుకొనివి ఆర్ పురం బిసి కాలనీ పాస్టర్ కె కృపారావువారి టీంతో వి.ఆర్.పురం కూనవరం వచ్చి పోచారం కాలని, కాచవరం, జిన్నెల గూడెం, కొండాయి గూడెం, కూనవరం, వి ర్ పురం, ధర్మ తాళ్ల గూడెం, వడ్డీ గూడెం, చింత రేగు పల్లి గ్రామాలలో 300 కుటుంబాలకు నిత్య వసర సరుకులు బియ్యం,ఉల్లిపాయలు, టామాట, బెండకాయలు బకెట్ దుప్పటి టవల్ వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుంటూరు క్రాస్ మినిస్ట్రీస్ ట్రస్ట్ డైరెక్టర్ డా.బి, జేమ్స్ భాస్కర్ మాట్లాడుతూ విలీన మండల ప్రజలు ప్రతి సంవత్సరం వరదల వలన ఎన్నో ఇబ్బందులు కష్టాలు ఎదుర్కొంటున్నారనీ.కొన్ని సార్లు ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరిగిన సందర్భాలు ఉన్నాయని.ఇలాంటి పరిస్థితులలో ప్రభుత్వం వారి వంతు సహకారాలు అందిస్తున్న,నావంతుగా కొన్ని గ్రామాలలో కొంతమందికి పంపిణీ చేయడం జరిగిందని ఎవరైనా దాతృత్వం కలిగి దాతలు ముందుకు వస్తే మరింత సహాయక చర్యలు చేయుటకు వీలుగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ రెవ,,కె,కృపారావు,క్రాస్ మినిస్ట్రీస్ ట్రస్ట్ డైరెక్టర్ డా,,బి, జేమ్స్ భాస్కర్,పాస్టర్ సిహెచ్ రాజేష్, డేవిడ్,శ్రీకాంత్, రమేష్, సేవకులు పాస్టర్ కె సురేష్ ,పాస్టర్ బి ప్రవీణ్ జోషఫ్, పాస్టర్ ఏ యిర్మీయా,పాస్టర్ కె నాని శ్యామ్, పాస్టర్ ఎన్ ప్రేమ్ సాగర్, పాస్టర్ కె కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ముఖ్యమంత్రి జగన్‌ను కలిసిన మండల వైసిపి నాయకులు

విశాలాంధ్ర-జీకే వీధి : విజయవాడలోని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి క్యాంప్ ఆఫీస్‌లో జీ.కే వీధి మండల వైసీపీ నాయకులు కంకిపాటి నారాయణరావు, రింతాడ ఎంపీటీసీ కంకిపాటి ఓం ప్రకాశిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా కంగుపాటి నారాయణ రావు మాట్లాడుతూ మండలంలో పలు సమస్యలను మాజీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళడం జరిగిందని ఆయన తెలిపారు.

మొక్కల పెంపకం ప్రాణికోటికి ప్రాణాదారం

ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మొక్కలునాటిన ఏపీవో లక్ష్మీనారాయణమూర్తి

విశాలాంధ్ర-చింతపల్లి : మొక్కల పెంపకం ప్రాణికోటికి ప్రాణాధారమని, ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్క రించుకొని ప్రతిఒక్కరు మొక్కలు నాటాలనే సంకల్పంతో పాడేరు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషక్ ఆదేశాలమేరకు మండలంలోని అంతర్ల గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగిందని మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ (ఏపీవో) కే లక్ష్మీనారాయణమూర్తి అన్నారు. చింతపల్లి క్లస్టర్ ఏపీ డీడీ లోకేష్ సూచనల మేరకు మండలంలోని 17 పంచాయితీ లలో 82 గ్రామాల్లో 163 మంది రైతులకు చెందిన 162 ఎకరాల్లో 1,13,400 సిల్వర్ ఓక్ మొక్కలు, 2 ఎకరాల్లో 400 జఫ్రా మొక్కలు పంపిణీ చేసి ఈరోజు నాటించడం జరిగిందని ఆయన తెలిపారు. చింతపల్లి మండలానికి 1963 మంది రైతులకు 1936.5 ఎకరాల ప్రభుత్వం నుండి పరిపాలన ఆమోదం పొందడం జరిగిందని, అందులో సిల్వర్ ఓక్, డ్రాగన్ ఫ్రూట్, అవకాడో, నిమ్మ, సపోటా, సీతాఫలం, జఫ్రా, జీడీ మొదలగు రకాలైన మొక్కలు రైతులకు ఉచితంగా ఇస్తూ 3 సంవత్సరాలు పాటు మొక్కల సంరక్షణ కోసం మెయింటినెన్సు చార్జీ ఇవ్వడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈకార్యక్రమంలో ఈసి మధుసూదన్, పిఎస్ పుష్కర్, టెక్నికల్ అసిస్టెంట్ బాలకృష్ణ క్లస్టర్ శాంతి, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టు నాయకులను ఆదివాసీ దినోత్సవానికి ఆహ్వానించని ఐటీడీఏ

సీపీఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధరావు

విశాలాంధ్ర-సీతంపేట : ఐటీడీఏలో ఆగస్టు 9వ తేదీన ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని నిర్వహించిన సీతంపేట ఐటీడీఏ అధికారులు భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు (సిపిఐ) పార్వతీపురం మన్యం జిల్లా కార్యదర్శి కూరంగి. మన్మధరావుకు ఆహ్వానం పంపించకపోవడంపై ఆదివాసి సంఘం నాయకుడిగా తనను ఐటిడిఏ అధికారులు ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలకు ఆహ్వాన పత్రిక ఇవ్వకపోవడం తనకు ఎంతో అవమానకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఐటిడిఏలో ఏర్పాటుచేసిన భోజనాలు అరకొరగా ఉండడంతో చాలామంది ఆకలితో తమ గ్రామాలకు తిరిగి వెళ్ళవలసిన సందర్భం ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై ఐటిడిఏ ప్రాజెక్టు రాహుల్ కుమార్ రెడ్డి విచారణ జరపాలని కోరారు.

పెదంకలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలకు తనిఖీలు

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని పెదంకలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు రాధాకాంత్ ఆధ్వర్యంలో సిబ్బంది గర్భిణీ స్త్రీలను తనిఖీచేసి అన్నిరకాల పరీక్షలను నిర్వహించి మందులను అందజేశారు. శుక్రవారం పీఎంఎస్ ఎంఎ కార్యక్రమం సందర్భంగా వారికి తనిఖీలు నిర్వహించి పలు సూచనలు తెలియజేసామని చెప్పారు. గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించామన్నారు.

జిల్లాలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-పార్వతీపురం : మన్యం జిల్లాలోని పార్వతీపురం ఐటీడీఏలో, సీతంపేట ఐపిడిఏలో, గుమ్మలక్ష్మీపురంలో, పాచిపెంట, కురుపాం, సాలూరులో శుక్రవారం ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఎస్టే కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ తో పాటు జాయింట్ కలెక్టర్ శోభిక, ఐటిడిఏ పిఓలు సేదు మాధవన్, కురుపాం, పాలకొండ,పార్వతీపురం ఎంఎల్ఏలు తోయక జగదీశ్వరి, నిమ్మక జయకృష్ణ, బోనాల విజయ్ చంద్రలు, జిల్లా రెవిన్యూ అధికారి కేశవనాయుడు, పార్వతీపురం ఆర్డీఓ హేమలత, పాలకొండ ఆర్డీవో వెంకటరమణలతోపాటు గిరిజన సంఘాల నాయకులు, గిరిజనులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పండగ వాతావరణంలో నిర్వహించారు. గిరిజనులు వారి పండగలో ఉపయోగించే పాలజంగిడి, దేవతమ్మ బుట్టలను తలపై పెట్టుకొని జిల్లా కలెక్టరు శ్యాంప్రసాద్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సేదు మాధవన్ లు ఐటిడిఏలోగల అడవితల్లి విగ్రహం చుట్టూ తిరిగి అనంతరం పూజలు చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన వేడుకలో గిరిజనుల వేషధారణ సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో జిల్లాలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

సీతంపేట : ఐటీడీఏ ఆధ్వర్యంలో ఆదివాసీ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఎన్టీఆర్ అడ్వాన్చర్ పార్క్ నుండి ఐటిడిఏ అడవితల్లి విగ్రహం వరకు పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ కుమార్ రెడ్డి ఆదివాసీ నాయకులు ర్యాలీ గ వెళ్లి అడవి తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి పూజ కార్యక్రమం చేశారు. అనంతరం సందెమ్మ తల్లికి పూజలు చేశారు, ఐటిడిఏ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ ను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు, సభ ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక, నృత్య కార్యక్రమాలను తిలకించారు. ఐ టి డి ఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గిరిజన అభివృద్ధి కృషి చేస్తామని, గిరిజనులకు ప్రభుత్వం ద్వారా వస్తున్న అన్ని సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుంది అన్నారు, గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు అందిస్తామన్నారు. పాలకొండ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ మాట్లాడుతూ 20 సంవత్సరాల తర్వాత తనకు ఎమ్మెల్యేగా ఎన్నుకొని శాసనసభకు వెళ్లే అవకాశం ప్రజలిచ్చారన్నారు, గిరిజన విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టి సారించాలని ఐటీడీఏ అధికారులకు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం సీనియర్ సిటిజన్స్ సన్మానించడం జరిగింది, విద్యార్థులకు ప్రశంస పత్రాలు, బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు.శంకర్, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పడాల. భూదేవి, ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిడ్డక తేజేశ్వరరావు, హిమరక ప్రసాద్, తేజవతి, ఐ టీడీపీ కోఆర్డినేటర్ ఇమరక పవన్, సర్పంచ్ కళావతి, ఏపీవో చిన్నబాబు, డిడి అన్నా దొరై, డిప్యూటీ ఈవో నారాయుడు, ఈఈ సింహాచలం, ఎంపీడీవో గీతాంజలి, ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ శ్రీనివాసరావు, ఏటిడబ్ల్యుఓ మంగవేణి, రవికుమార్, పాలక పురుషోత్తం, సూరిబాబు, సుబ్బారావు, చంద్రరావు, కాంతారావు, గిరిజన సంఘాల నాయకులు, ఆర్ట్స్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ నూక సన్యాసిరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగ నిర్మాతపై దాడి అమానుషం!

ఈ దాడిని దళిత హోంమంత్రి ఖండించకపోవడం దౌర్భాగ్యం : మాజీ ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ,కూటమి ప్రభుత్వం విజయవాడ నడిబొడ్డున గల అంబేద్కర్ విగ్రహ శిలాఫలకాన్ని సుత్తులతో, ఇతర పరికరాలతో దాడి చేసిన ఘటన అమానుషం అని అటువంటి దాడిని సాక్షాత్తు దళిత హెూం మంత్రి స్పందించి ఖండించకపోవడం దౌర్భాగ్యమని మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు అన్నారు. ఈ ఘటనకు నిరసనగా శుక్రవారం స్థానిక ఇందిరా కాలనీ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూల మాలలు వేసి జోహార్లు అర్పిస్తూ మాట్లాడారు. ఎన్డీయే ప్రభుత్వం ప్రోద్బలంతో కొందరు తెలుగుదేశం దుష్ట శక్తులు అల్లరి మూకలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ మహా శిల్పంపై దాడికి తెగపడిన ఘటనతో యావత్ భారతదేశ దళిత సమాజం నివ్వెరపోయెలా చేసిందని, ఈ దుచ్చర్యను వైసిపి పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. చంద్రబాబునాయుడు పరిపాలనలో అహింస రాజ్యమేలుతుందని, మహిళలకు రక్షణ లేదని,మహిళలపై, చిన్నపిల్లలపై హత్యాచారాలు, హత్యలతో హత్యోన్మాధ కార్యక్రమాలు మితిమీరి పోతున్నాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర హెూం మంత్రి ఈ అంశంపై తక్షణం స్పందించి దోశులను గుర్తించి వారికి తగిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, జడ్పీటీసీ మామిడి బాబ్జీ, ఎంపీపీలు మజ్జి శోభారాణి, కొండపల్లి బాలకృష్ణ, బొమ్మి రమేష్, బొంగు చిట్టి రాజు, మంత్రి రవికుమార్, కౌన్సిలర్ సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వైస్ ఎంపీపీలు, వైసిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, దళిత సంఘాల పెద్దలు పాల్గొన్నారు.

సీతంపేట మన్యంకు వరాల జల్లు

ప్రత్యక్ష ప్రసారంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబునాయుడు వెల్లడి

విశాలాంధ్ర-సీతంపేట : ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలోని పలు ఐటిడిఏ ప్రాంతాలకు చెందిన గిరిజనులతో ముచ్చటించారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమం ఐటిడిఏ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి విజయవాడ నుంచి ప్రత్యక్ష ప్రసారం ద్వారా గిరిజన మహిళలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా సీతంపేట మండలం వాబ గ్రామానికి చెందిన సవర తులసి ముఖ్యమంత్రితో మాట్లాడుతూ సీతంపేటలోని ప్రభుత్వ ఆసుపత్రి సగం పూర్తికాలేదని, దానివలన చాలామంది రోగులు ఇబ్బందులకు గురవుతున్నారని సిఎంకు తెలియజేయగా, వాటిని పూర్తిచేస్తామని చెప్పారు. అలాగే పార్వతీపురం ఐటిడిఏ పరిధిలోని పూర్ణపాడు- లాబేసు వంతెన నిర్మాణం పూర్తిచేస్తామని, సీతంపేట మండలంలో రూ .7 కోట్లతో పసుపు ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేస్తామని, రూ.2.50 కోట్లతో ఎన్.టి.ఆర్ అడ్వంచర్ పార్కు అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. తొలుత జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ముఖ్యమంత్రికి ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా వివరాలను తెలిపారు.

ఏఐటీయూసీ జాతీయ సమితి సమావేశాన్ని విజయవంతం చేయండి

ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఆర్‌విఎస్ కుమార్

విశాలాంధ్ర-బెలగాం : సెప్టెంబర్ 1, 2, 3 తేదీలలో విశాఖపట్నం గురజాడ కళాక్షేత్రంలో జరగనున్న ఎఐటియుసి జాతీయ సమితి సమ్మేళనాలు విజయవంతం చేయాలని ఎఐటియుసి పార్వతీపురం మన్యం జిల్లా కార్యదర్శి ఆర్వీఎస్ కుమార్ కోరారు. శుక్రవారం స్థానిక ఎఐటియుసి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ శనివారం ఉదయం 10.30గంటలకు ముందుగా పార్వతీపురంలో ఎన్జీఓ సమావేశం మందిరంలో జిల్లా సమావేశం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశానికి ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ, ఉమ్మడి జిల్లాల కార్యదర్శి బుగత అశోక్, సిపిఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మథరావు హాజరు కానున్నారు. ఈ సమావేశంనకు జిల్లాలో వున్న ఆసుపత్రి కార్మికులు, హమాలీలు, మున్సిపల్ కార్మికులు పాల్గొనున్నారని కుమార్ తెలిపారు. సమావేశంలో జిల్లా చేతి వృత్తుల కార్యదర్శి సింహాద్రి దుర్గారావు, చిరంజీవులు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం గ్రామీణ సిఐగా గోవిందరావు బాధ్యతలు స్వీకారం

విశాలాంధ్ర-పార్వతీపురం : పార్వతీపురం గ్రామీణ సిఐగా ఎస్.గోవిందరావు శుక్రవారంనాడు బాధ్యతలు చేపట్టారు. ఇంతవరకు ఇక్కడ సిఐగా పనిచేసిన కె.రవికుమార్ ఎస్.కోటకు బదిలీకావడంతో ఆయనగోవిందరావుకు బాధ్యతలు అప్పగించి శుక్రవారం రిలీవ్ అయ్యారు. ఎన్నికల ముందు సిఐగా విచ్చేసిన రవికుమార్ మంచిఅధికారిగా పేరు తెచ్చుకున్నారు. రవికుమార్ సమైక్యాంధ్ర ఉద్యమకాలంలో ఉమ్మడి జిల్లాలో సీతానగరం ఎస్సైగా కూడా పనిచేశారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన గోవిందరావు మెరైన్ నుండి విచ్చేశారు. ఆయన గతంలో విజయనగరం ఉమ్మడి జిల్లాలో బొబ్బిలి సీఐగా కూడా పనిచేశారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన సిఐ గోవిందరావు మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో శాంతిభద్రతలు ప్రశాంతంగా ఉండేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఆయన జాయిన్ అయ్యాక జిల్లా ఎస్పీ సబ్ డివిజన్ ఏఎస్పీ తదితర అధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను సర్కిల్ పరిధిలోని సీతానగరం, బలిజిపేట, కొమరాడ, పార్వతీపురం ఎస్సైలు రాజేష్, పాపారావు, నీలకంతం,దినకర్ తదితరులు కలిసి అభినందనలు తెలిపారు. ఇంతవరకు పనిచేసిన సీఐ కె.రవికుమార్‌కు వారు వీడ్కోలు పలికారు.

24 మంది కమిటీ సభ్యులు ఏకగ్రీవ ఎన్నిక

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మండలం పెదబొండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు. ఐ.గౌరి, ఉపాధ్యాయ సిబ్బంది కార్యదర్శి అమరపు సూర్యనారాయణ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎనిమిది తరగతులకు స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్‌గా చుక్క రమేష్, వైస్ చైర్మన్‌గా డి.మంజును 24 మంది స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. నూతనంగా ఎన్నిక కాబడిన సభ్యులందరూ ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం పాఠశాల అభివృద్ధికి సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శశిధర్ కుమార్, ఈశ్వరరావు, ప్రసాద్, చంద్రవదన, దావీదు, మహేష్ కుమార్, భవానీ, రామలింగస్వామి, క్రిష్ణమూర్తి, జనార్ధనరావు, రవికిషోర్, చంద్రకళ, ఇందిర, పి.డి శ్రీనివాసరావు, దీప్తిరాణి తడి పాల్గొన్నారు.

పీహెచ్‌సీని జిల్లా సహాయ మలేరియా అధికారి తనిఖీ

విశాలాంధ్ర-సీలేరు... సీలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా సహాయ మలేరియా అధికారి సత్యనారాయణ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పిహెచ్‌సి పరిధిలో నమోదైన మలేరియా కేసుల వివరాలను ఆరా తీశారు. జ్వర బాధితులకు మలేరియా పరీక్షలను నిర్వహిస్తున్న తీరుపై ల్యాబ్ టెక్నీషియన్ ను ఆరా తీశారు. అనంతరం పిహెచ్‌సి పరిధిలో గ్రామాల్లో దోమల నివారణ మందు పిచికారీని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి కన్నబాబు, ఆరోగ్య విస్తరణాధికారి జోజిబాబు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

విశాలాంధ్ర-కొమరాడ : ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులు వ్యవసాయంతో మరింత అభివృద్ధి చెందాలని మన్యం జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ అన్నారు. శుక్రవారం ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా కలెక్టర్ మండలంలో పర్యటించారు. ముందుగా చోళ్ళ పదం పంచాయతీ ఇందిరనగరం గ్రామంలో గిరిజనులతో కలిసి ముఖాముఖిలో మాట్లాడారు. గ్రామంలో గిరిజన యువతకి ఉపాధి అవకాశాలు ఏ విధంగా ఉన్నాయి ఉద్యోగాలు చేస్తున్నారా లేదా అన్న వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయం చేస్తున్న గిరిజన రైతులతో మాట్లాడి వారి పెట్టుబడులు ఆదాయ వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులు ముఖ్యంగా వ్యవసాయంపై అవగాహన పెంపొందించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెంది గిరిజనులు వ్యవసాయంపై మెరెంత అధిక లాభాలు సంపాదించే విధంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. గిరిజన యువతి యువకులు చదువుకొని మంచి ఉద్యోగ అవకాశాలు పొందాలని సూచించారు. అనంతరం గిరిజన సంక్షేమ ఆశ్రమ గురుకుల బాలుర ఉన్నత పాఠశాలలో కలెక్టర్ పర్యటించారు. ముందుగా విద్యార్థులతో వాలీబాల్ ఆడి విద్యార్థులకు క్రీడలపై ఆసక్తి పెంచే విధంగా చూడాలని ఉపాధ్యాయులు సూచించారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడార రంగంలో నైపుణ్యాన్ని పెంపొందించి మంచి ప్రవర్తనలు నేర్పాలని సూచించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మణరావు ఉపాధ్యాయులతో మాట్లాడారు. పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధనలో అందించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దే విధంగా ఉపాధ్యాయులంతా కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం అందించే మెనూ ప్రకారం భోజనం నాణ్యతతో కూడిన రుచికరమైన ఆహారాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు వివిధ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి : ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా రాజవొమ్మంగి మండలానికి చెందిన ఉద్యోగ, ఉపాధ్యాయ, గిరిజన సంఘాల నాయకులు,రాజకీయ నాయకులు,పలు గ్రామాలకు చెందిన గిరిజనులు స్థానిక ఆర్&బి గృహం

వద్దకు చేరుకొని ఆదివాసీ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు, ముందుగా ఆదివాసీ జెండాను ఆవిష్కరించారు, అనంతరం అంబెడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, బారి ర్యాలీ చేపట్టి గిరిజ ప్రాంతంలో ఉద్యోగాలు గిరిజనులకు ఇవ్వాలంటూ, జీఓ నం3ని పునరుద్ధరించాలంటూ నినాదాలు చేశారు, అనంతరం సమావేశం నిర్వహించి గిరిజనుల పోరాటాలు, హక్కులు, మన్యంలో ప్రధాన సమస్యలైన రోడ్లు, విద్యా, వైద్యం గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గోము వెంకటలక్ష్మి, జెడ్పిటిసి వడుగులజ్యోతి, అన్ని పంచాయితీలు సర్పంచులు, ఎస్టీయూ నాయకులు బోడారపు కృష్ణ, గిరిజన సంఘం నేతలు లోత రామారావు,వంతు బాలకృష్ణ,సింగిరెడ్డి ఆచ్చారావు,తాము సూరిబాబు,టిడిపి అధ్యక్షుడు గొల్లపూడి పెద్దిరాజు, పలువురు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

గంగవరం : ప్రపంచ ఆదీవాసి దినోత్సవం సందర్భంగా తుమ్మలపల్లి కళాక్షేత్రం, విజవాడ లో జరిగిన కార్యక్రమానికి అల్లూరి సీతారామరాజు జిల్లా తరఫున గిరిజన మహిళా సమైక్య సభ్యురాలు సారపు పావని పాల్గొన్నారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో

మహిళ అభివృద్ధికి సంబంధించి మాట్లాడినట్లు తెలిపారు. మహిళా సంఘాల పొదుపుల కోసం మహిళా అభివృద్ధి కోసం ముఖ్యమంత్రిని అడగటం జరిగిందన్నారు. మహిళలల అభివృద్ధి కి సహాయపడుతాను అలాగే మహిళా లు ప్రగతి పదంలో ముందుకు వెళ్లేలా చూస్తాను అని సభ ముఖంగా తెలియజేయడం జరిగిందన్నారు.

ఆదివాసీలంతా తమ హక్కులను కాపాడుకోవాలని జడ్పిటిసి సభ్యురాలు బేబీ రత్నం అన్నారు. శుక్రవారం ప్రపంచ ఆదివాసి దినోత్సవం గంగవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ప్రభుత్వం తరఫున ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తొలిత పరిషత్ అధ్యక్షుడు పల్లాల కృష్ణారెడ్డి ఆదివాసి జండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీల ఆచారాలు, వ్యవహారాల గురించి వివరించారు. ఈ సందర్భంగా బేబీ రత్నం మాట్లాడుతూ ఆదివాసీలంతా ఐక్యంగా ఉండి ఏర్పడ్డ చట్టాలను, సాధించుకోవాలన్నారు. చట్టాలు ఉన్నప్పటికీ అవి పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని వేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ బాలికల ఉన్నత పాఠశాల, విద్యార్థులు ప్రదర్శించిన జానపద నృత్యాలు చూపరులను ఆకర్షించాయి. కార్యక్రమంలో పలువురు వక్తలు ఆదివాసీల హక్కుల గురించి, చట్టాల గురించి వాటి అమలు తీరి గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కే గంగాదేవి, కలుముల అక్కమ్మ, మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ, మండల విద్యాశాఖ అధికారి మల్లేశ్వరరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ జిలాని, ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం సిహెచ్ రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ పాము అర్జున, మాజీ సర్పంచులు కే.వెంకటేశ్వర్లు దొర, కే.చిన్నాలరావు దొర బిజెపిమండల పార్టీ అధ్యక్షుడు సారపు పోతురాజు దొర,

జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కే సిద్దు, మాజీ ఎంపీటీసీ కే బుల్లియమ్మ, ఆదివాసీ నాయకులు కే రాంబాబు దొర, అన్నిక రాంబాబు, వి రాజేంద్రప్రసాద్,గ్రామ ప్రజలు,పాఠశాలల విద్యార్థులు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఎటపాక : మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయం

నందు అధికారులు, ఆదివాసి ఉపాధ్యాయ సంఘాల సమక్షంలో ఘనంగా ఆదివాసీ దినోత్సవం జరిపారు. ఆగస్టు 9న ఆదివాసీ దినోత్సవాన్ని ఐక్యరాజ్యసమితి గుర్తించి ఆదివాసుల గౌరవాన్ని కాపాడిందని ఎంపీపీ కాక కామేశ్వరి పేర్కొన్నారు . గ్రామ సర్పంచి కారం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆదివాసీల కు పూర్తి న్యాయం జరగాలంటే చట్టాలు ,జీవోలు అమలు చేసినప్పుడే వారికి స్వాతంత్రం వచ్చినట్టు అని తెలియజేశారు. ఏటిఏ ఎటపాక మండల అధ్యక్షులు కాకరాజు మాట్లాడుతూ 5వ షెడ్యూల్ ఏరియాలో 1/70, పెస చట్టం అమలుకు నోచుకోవడానికి ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ యంత్రాంగం పోలీస్ శాఖ అధికారులు అంతఃకరణ శుద్ధితో పనిచేస్తేనే సాధ్యపడుతుందన్నారు. అనంతరం మీటింగ్ హాల్ ముందు మామిడి మొక్కను నాటి కార్యక్రమాన్ని ర్యాలీతో, నృత్యాలతో కేజీబీవీ విద్యార్థులు, గిరిజన బాలిక ఉన్నత పాఠశాల విద్యార్థులతో కార్యక్రమాన్ని కొనసాగించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మురళీకృష్ణ, ఎంఈఓ లు లక్ష్మీ నారాయణ, సరియం రాజులు, వెలుగు ఏపిఎం స్వామీ, సచివాలయం సిబ్బంది, పలు శాఖల అధికారులు మహిళా సంగం నాయకులు ఉపాధ్యాయ సంఘం నాయకులుపాల్గొన్నారు.

డుంబ్రిగుడ : మండంలోని ఆధివాసీ దినోత్సవ వేడుకలు

శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆధివాసీ దినోత్సవాని పురస్కారించుకొని స్థానిక పోతంగి పంచాయతీ ఉపాధి హామీ సిబ్బంది సిల్వర్ మొక్కలను నటించారు. గుంటసీమ పంచాయతీ కేంద్రంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో స్థానిక డుంబ్రిగుడ ఎస్ఐ సంతోష్ కుమార్ గిరిజన యువతకు వాలీబాల్ కిట్లను పంపీణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి సాగు విక్రయలు చట్ట విరుద్ధమన్నారు. వాటి జోలికి పోకుండా వ్యవసాయ పంటలను సాగు చేసి ఆర్థికంగా ఎదగాలని ఆయన సూచించారు. అలగే మండల కేంద్రంలో ఆధివాసి ట్రస్ట్ ఆధ్వర్యన గిరిజనులు అడ్డాకుల గిడుగులతో ర్యాలీని నిర్వహించారు. అలాగే కంద్రూమ్ ప్రాథమిక పాఠశాలలో ప్రదానోపాధ్యాయుడు సంజీవరావు ఆధ్వర్యంలో విద్యార్థులు దీంస్సా నృత్యలు చేసి సందడి చేశారు. బిర్సాముండా వేశదారణతో విద్యార్ధి ఆకాట్టుకున్నాడు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్.బాలకృష్ణ. నిరంజన్, తులసిదస్, నాగేశ్వరావు ఉపాధి హామీ సిబ్బంది టీఏ సింహాచలం ఎఫ్ఏలు శాంతకుమారి డా లిమ్మ తదితరులు పాల్గొన్నారు.

చింతూరు : ఐటీడీఏ కార్యాలయంలో ప్రపంచ ఆదివాసి

దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు మొదట ఈ కార్యక్రమంలో ఆదివాసి కొమ్ముకోయ నృత్యాలు చేసుకుంటూ ప్రాజెక్ట్ అధికారి కాపూరి చైతన్య కి చింతూరు ఏ ఎస్ పి రాహుల్ మీనా కి ఘనంగా స్వాగతం పలికారు అనంతరం ఐటీడీఏ కార్యాలయంలో ఆదివాసి జెండాను ఆవిష్కరించారు. అలాగే చింతూరు ఐటిడిఏ కార్యాలయం నుండి చింతూరు ప్రధాన కూడలి వరకు అందరు అధికారులు,గిరిజన నాయుకులు బైక్ ర్యాలీగా వెళుతూ ప్రధాని కూడలి వద్ద ఉన్న గిరిజన సమరయోధుల విగ్రహాలకు నివాళులర్పించి ప్రధాన కూడలి వద్ద ఆదివాసి జండాలను ఆదివాసుల నాయకులు ఆవిష్కరించారు ఆదివాసుల విధివిధానాలను సాంప్రదాయాలను సాంస్కృతిని అందరూ అనుసరించాలని ఆదివాసులందరూ ఐక్యంగా ఉండాలని ఆదివాసులందరూ ఒకటే అని నినాదాలు చేస్తూ తిరిగి చింతూరు గురుకుల పాఠశాల ప్రాంగణంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశం ప్రాంగణంలో ఆదివాసులచే స్వయంగా తయారు చేయబడిన అడవి జంతువుల బొమ్మలు ఆదివాసుల వంటకాలను వారి సంస్కృతికి సంబంధించిన చిత్రపటాలను చింతూరు ఐటిడిఏ పిఓ చింతూరు ఏఎస్పీ సందర్శించారు.

దేవీపట్నం : ఆదివాసీ లందరూ అడుగడుగున ఐక్యతగా ఉండాలని మండల ఆదివాసి సభ్యులు ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రపంచదినోత్సవంను పురస్కరించుకొని మండల కేంద్రమైన ఇందుకూరుపేట స్త్రీశక్తి కార్యాలయంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆదివాసి సభ్యులు పాల్గొని ఆదివాసీ ఉనికిని చాటుకుంటూ ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి దేవీపట్నం తాసిల్దార్ చలపతిరావును ముఖ్యఅతిథిగా ఆహ్వానించి ఆయన దృష్టికి ఆదివాసి హక్కుల పట్ల జీవో పథకాలను మండలంలో మా ఆదివాసి బిడ్డలకు అందచేయాలని చెప్పారు. అదేవిధంగా ఆదివాసి సోదర సోదరీమణులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉండాలని ఈ సభాముఖంగా వివరించారు. ఈ కార్యక్రమంలో దేవీపట్నం తాసిల్దార్ చలపతిరావు ఏటిఏ

డివిజన్ నాయకులు చిచ్చటి శేషారావు ఇందుకూరుపేట సొసైటీ మాజీ చైర్మన్ తుర్రం రామకృష్ణ దొర, ఎంఈఓ శిరసం బాలుదొర, ఆదివాసి మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి మడకం బంగారుబాబు, ఆదివాసి ఉద్యోగ జేఏసీ నాయకులు ప్రజాప్రతినిధులు, ఆదివాసి మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి మడకం బంగారుబాబు, ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర, ఎంపీటీసీ తుర్రం జగదీష్ దొర, ఏటిఏ డివిజన్ నాయకులు చిచ్చడి శేషారావు, ఆదివాసి ఉద్యోగ జేఏసీ నాయకులు కుంజం శ్రీనివాస్ దొర, కంగాల పెంటన్నదొర, మడకం రామకృష్ణ దొర, పూసం రామన్నదొర, నడిపూడి ఎర్రం రెడ్డి,మన్నేపల్లి గోపాలకృష్ణ,కన్నం రాజు, ఎంఈఓ శిరసం బాలుదొర, కారం పోచమ్మ, మాజీ సర్పంచ్ కందికొండ గౌరీశ్వరి, మాజీ సర్పంచ్‌లు కుంజం శివయ్య, కారం సీతారాముడు, సోదే వెంకన్నదొర, వేట్ల విజయ, జడ్పిటిసి సిరసం సత్యవేణి పెద్దబ్బాయిదొర, సర్పంచ్ కోసు లక్ష్మణ్, కలుం సూర్యప్రకాష్, సోదే నాగేశ్వరరావు, ఈఓపిఆర్డి, రెవిన్యూ అధికారులు, ఆదివాసి యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

జీకే.వీధి : మండలం కేంద్రంలో ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. మండలంలో రింతాడ, మునగరపల్లి, పీకే గూడెం, పెద్ద అగ్రహారం, జర్రెల గ్రామంలో ఆదివాసి నాయకులు, ఆదివాసి దినోత్సవం జెండా ఆవిష్కరించి పెద్ద జాతర నిర్వహించారు. అనంతరం మండల కూడలి జంక్షన్‌లో మానవహారంగా ఏర్పడి పలువురు నాయకులు మాట్లాడుతూ షెడ్యూలు ప్రాంతా నియామకాల చట్టం తీసుకొచ్చి ఆదివాసి ప్రాంతంలో 100 శాతం ఉద్యోగాలు స్థానిక యువతతోనే భర్తీ

చేయాలని, భూ బదలాయింపు నిషేధ చట్టం, 1/70 చట్టం, పీసా, అటవీ హక్కుల చట్టం, పటిష్టంగా అమల చేయాలని, బాక్సైట్, లెట్ రైట్, బ్లాక్ మెటల్, గ్రానైట్ వంటి మైనింగ్ తవ్వకాలకు అనుమతి ఇవ్వకూడదని, షెడ్యూలు ప్రాంతంలో ఆదివాసేతరులు అక్రమ నిర్మాణాలు తొలగించాలని, హైడ్రో ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టకూడదని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి ఉద్యోగ, ఉపాధ్యాయ పలు సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది.

పాడేరు : పార్టీ కంటే ఆదివాసీ జాతి తనకు ప్రాముఖ్యమని,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీ వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటే ఆదివాసీ బిడ్డలుగా గిరిజనులతో కలిసి పోరాటం చేస్తామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి కోడ వెంకట సురేష్ కుమార్ అన్నారు. శుక్రవారం ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా పాడేరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి నివాస గృహమందు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలతో ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీలకు న్యాయం

జరగాలంటే సమర్థవంతమైన నాయకులను ఎన్నుకుని, చట్ట సభలకు పంపించాలన్నారు. అటవీహక్కుల చట్టం, పంచాయతీ రాజ్ చట్టాలను సవరించడంతో ఆదివాసీలకు తీరని అన్యాయం జరిగిందన్నారు.గిరిజనుల సంస్కృతి, చట్టాలు, హక్కులను పరిరక్షించుకోవాలన్నారు. ఈ ఐదేళ్ళ వైసిపి పరిపాలనలో గిరిజన ప్రాంతం 30 ఏళ్ళ వెనక్కి అభివృద్ధిలో వెళ్లిందని వారు ఆన్నారు. పార్టీ సినియర్ నాయకులు చల్లంగి లక్ష్మణ్ రావు, జ్ఞానేశ్వరి, ఉషారాణి, లక్కీ పార్వతమ్మ, డిప్పల కుమారి, దొండ ప్రసాద్, బాకూరి బాలరాజు, కీముడు సింహాచలం, పార్టీ భీమ్ బాబు, భీమన్న, పాంగి, రాము, బర్సింగి శ్రీనివాసరావు, తామర మూర్తి బాబు, గోద్దేటి వరలక్ష్మి, చిటికెల రాము నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పాడేరు : ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు సందర్భంగా పాడేరు ఐటిడిఏ కార్యాలయం వద్ద జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అత్యవసర రక్తదాన శిబిరం ఇండియన్ రెడ్



క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఐటిడిఏ పిఓ అభిషేక్ చేతులు మీదుగా ప్రారంభించారు. స్థానిక ఆర్టీసీ,ప్రభుత్వ ఉద్యోగులు, ఐటీడీఏ ఉద్యోగులు, పోలీస్ శాఖ,ఫైర్ శాఖ, జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్‌లతో 50 మంది దాతలు రక్తాన్ని దానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..రక్తదానంతో ఒక ప్రాణాన్ని కాపాడువచ్చన్నారు. యువత ముందుకు వచ్చి రక్తాన్ని దానం చేయాలని పిలుపునిచ్చారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లాలో పాడేరు ఐటిడిఏ చింతపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద రక్తదాన శిబిరాలు నిర్వహించామన్నారు. పాడేరు ఐటిడిఏ లో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించిందని ఆర్టీసీ డిఎం సౌజన్యంతో ఆర్టీసీ ఉద్యోగులు 25 మంది రక్తదానం చేశారని వారిని అభినందించారు. అన్ని శాఖల అధికారులు విరివిగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. అధికంగా రక్తహీనత గర్భవతులకు రక్తం అవసరం ఉండడంతో రక్తపు నిలువలు ఉండడం లేదని ప్రజలందరూ అవగాహన కలిగిరక్తదానం చేయాలని కోరారు. ఐటీడీఏ పీవో మాట్లాడుతూ వందకు తగ్గకుండా రక్తదాన శిబిరాలలో దాతలు ముందుకు వచ్చి రక్తదానం చేయాలని తమ ప్రాంత గిరిజన ప్రజల ఆరోగ్యం పట్ల అనారోగ్య బాధితులకు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని సూచించారు.

కూనవరం : ఆదివాసి దినోత్సవాన్ని ఆదివాసీ ఉద్యోగులు గిరిజన సంఘాల నాయకులు మహిళలు ఘనంగా

జరుపుకున్నారు.ఆర్యూరులో అన్ని శాఖల ఉద్యోగులు ఐక్యంగా ఆదివాసి జెండాను ఎగురవేశారు. కూనవరం నుంచి కోతులగుట్ట వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. కోతులగుట్టలో ఆదివాసి వీరుడు కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాజీ ఎంపీ సోదే రామయ్య జెండాను ఎగరవేసి మాట్లాడారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని అన్ని ఆదివాసి తెగలు ఐకమత్యం తో ఒక పండుగలాగా జరుపుకుంటారని అన్నారు. ఏజెన్సీలో గిరిజన చట్టాలు పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు గుజ్జ మోహన్ రావు, పొడియం అప్పారావు, కుంజ అనిల్,రవి,పాయం కన్నారావు, ముత్తయ్య,సరియం అనిల్, నాగేశ్వరరావు, జితేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక : ఎటపాక మండలం గన్నవరం కృష్ణవరం పంచాయతీ కారంవారి గుంపులోని ప్రధాన కూడలిలో

ప్రపంచ ఆదివాసి దినోత్సవం వేడుక ఘనంగా ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీల జీవన నేపధ్యాన్ని, సంస్కృతిని సాంప్రదాయాలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో గొంది సరేంద్ర, చిచ్చడి మల్లికార్జున్, రామారావు, కారం జయమ్మ, రవి కృష్ణవరం మాజీ సర్పంచి పాయం పాపారావు, పూజారి వెంకన్న, దానే రాజు, సచివాలయాల సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి : ఆదివాసీల రక్షణ చట్టాలు, హక్కులు పరిరక్షించబడాలన్న సంకల్పంతో సమతా స్వచ్ఛంద సంస్థ ప్రచురించిన ఆదివాసీల రక్షణ చట్టాలు, హక్కులు అనే

పుస్తకాన్ని ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నానని స్థానిక తహశీల్దార్ రామకృష్ణ అన్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఈవోపీఆర్‌డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన ముందుగా గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల చిత్ర పటాలకు పువ్వులు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ ను ఈ వో పీ ఆర్ డి శ్రీనివాసరావు, ఆర్ఐ గిడ్డి రాజ్ కుమార్, ఐసిడిఎస్ సిడిపిఓ రమణిలతో కలిసి ఆయన కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన చట్టాలు, హక్కులను పరిరక్షించు కోవలసిన భాధ్యత ప్రతి గిరిజనుని పై ఉందన్నారు. రెవెన్యూ పరిభాషలో భూమి అంటే భూమి మీద జీవించే ప్రతీ ప్రాణి అని అర్ధం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటీడబ్ల్యూఓ జయనాగలక్ష్మి, ఏసీడీ పీవో రామలక్ష్మీ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, పంచాయతీ కార్యదర్శులు, గిరిజన ఉద్యోగులు, ఆదివాసీలు, వినియోగదారుల మండలి సభ్యుడు పనసల చిట్టిబాబు కాగి వెంకాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

వి.ఆర్.పురం : ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు, రేఖపల్లి లో కస్తూరిబా రెసిడెన్షియల్ స్కూల్ వద్ద ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కారం లక్ష్మి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనలు ఇంకా ఎనకబడే ఉన్నారని చాలా ప్రాంతాల్లో అభివృద్ధికి దూరంగా ఉన్నారని ఏజెన్సీ ప్రాంతంలోని వ్యవసాయ భూములకు సాగునీరు అందించే పరిస్థితి పాలకులు చేయట్లేదని, పోడు భూముల్లో ఫారెస్ట్ వారి దౌర్జన్యాలు ఎక్కువయ్యాయని వాటిని అరికట్టాలని ఏజెన్సీ గ్రామాలలో రవాణా సౌకర్యం రహదారులు లేక అధ్వాన్నంగా ఉన్నదని, భారీ ప్రాజెక్టు పేరుతో గిరిజనులను పోలవరం ప్రాజెక్ట్ పేరుతో గిరిజన జాతికే మనుగడ లేకుండా చేస్తున్నారని కనీసం పూర్తి నష్టపరిహారం కూడా ఇవ్వకుండా ప్రాజెక్టులోనీళ్లు పెట్టి గిరిజనులు బ్రతుకులను ప్రశ్నార్థకం చేస్తున్న పాలకులు అని ఆమె విమర్శించారు, ప్రతి ఏటా వచ్చే గోదావరి వరదలకు గిరిజనలు అడవుల్లో చెట్ల కింద తలదాచుకోవాల్సి వస్తుందని, సర్వేల పేరుతో సంవత్సరాలు తరబడి సాగు భూమికి నష్టపరిహారం ఇవ్వకుండా గిరిజనులను మోసం చేస్తున్నారని ఆమె అన్నారు. ఈ సమస్యలపై రానున్న కాలంలో ప్రభుత్వాలపై గిరిజనులు అందరూ ఐక్యంగా పెద్ద ఎత్తున పోరాటాలు చేయాల్సిన అవసరం ఉన్నదని ఆమె అన్నారు, ఈ కార్యక్రమంలో మండల ఆదివాసి గిరిజన సంఘం నాయకులు చిన్న మట్టపల్లి ఎంపీటీసీ పూనెం ప్రదీప్ కుమార్, గిరిజన సంఘం నాయకులు కారం సుందరయ్య, రేకపల్లి స్థానిక గిరిజన సంఘం నాయకులు వేటగాని సూరిబాబు, ఈశ్వర్ ఉయిక పవన్, మండల యుటిఎఫ్ నాయకులు, రేకపల్లి

సర్పంచ్ పూనెంసరోజినీ గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వై రామవరం : ఆదివాసీలు అంతా సమిష్టిగా పోరాడాలని ఆదివాసీ నాయకులు పిలుపు నిచ్చారు.శుక్రవారం ప్రపంచ

ఆదివాసీ దినోత్సవం సందర్భంగా జెడ్ స్కూల్‌లో వేడుకలు ఘనంగా జరిపారు. ఆదివాసీ హక్కులు,చట్టాలు ప్రాముఖ్యత గురించి వివరించారు. సర్పంచ్ పళ్ళాల బలిరెడ్డి, ఎంపీడీవో కె. బాపన్న దొర, ఎస్సై సంతోష్ కుమార్, తహసీల్దార్ నాగరాజు, వెటర్నరీ ఉద్యోగి గొర్లి శివరామకృష్ణ తదితరులను శాలువాలతో సత్కరించారు. విద్యార్థినులు డాన్సులతో అలరించారు. కార్యక్రమంలో నాయకులు మాజీ ఎంపీపీ శ్రీకాంత్, పళ్ళలా రమణారెడ్డి, లింగారెడ్డి,ముర్ల సూరిబాబు,లక్ష మనరెడ్డి,లండా రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి : స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో నిర్వహించిన ఆదివాసీ దినోత్సవ కార్యక్రమానికి వేలాదిగా గిరిజనులు నినాదాలు చేసుకుంటూ తరలివచ్చారు. ముందుగా స్థానిక డిగ్రీ కళాశాల మైదానం నుంచి అధిక సంఖ్యలో గిరిజనులు తమ సంప్రదాయ నృత్యాలతో గిరిజన హక్కులు చట్టాలు రక్షించాలంటూ నినాదాలు చేస్తూ భారీ ర్యాలీగా ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన జాయింట్ కలెక్టర్ సహా ముఖ్య వక్తలు ప్రపంచ ఆదివాసీ దినోత్సవ ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. ఆదివాసి చట్టాలు, హక్కులు రక్షణకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమాలలో ఆదివాసి బిడ్డలు వేల సంఖ్యలో పాల్గొన్నారు.

చింతూరు : అడిషనల్ ఎస్పీ రాహుల్ మీనా చింతూరు మండలం లచ్చిగూడెం గ్రామాన్ని సందర్శించి లచ్చిగూడెం గ్రామ ప్రజలకు శుక్రవారం ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా గిరిజనులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పోలీస్ శాఖ ఎటువంటి సహాయం అందించాలో సంపూర్ణంగా అందించే ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. గంజాయి పంట

పండించడం రవాణా చేయడం తాగడం నేరమని, గంజాయి కేసుల్లో ఇరుక్కుని యువత భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. అనంతరం గ్రామస్తులకు దుప్పట్లు పండ్లు అందించారు. ఈ కార్యక్రమంలో చింతూరు సిఐ గజేంద్ర కుమార్, చింతూరు ఎస్ఐ శ్రీనివాస్, డొంకరాయి ఎస్ఐ శివకుమార్ పాల్గొన్నారు.

మారేడుమిల్లి... రంపచోడవరం ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం ఆదేశాల మేరకు మండల ఎంపీడీవో మరియు తాసిల్దార్, పలు శాఖల సమన్వయంతో మండల ఆదివాసి సంఘాల, ఆదివాసీ నాయకులు ప్రజా ప్రతినిధులు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆదివాసీలతో ఆదివాసి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా మొదటగా గిరిజన ప్రజలు అన్ని పాఠశాలల విద్యార్థులు, పలు శాఖల అధికారులు మండల పరిషత్ పాఠశాల నుండి పోలీస్ స్టేషన్ కూడలి వరకు ర్యాలీగా వెళ్లి ఆదివాసీ నినాదాలు చేయడం జరిగింది. అనంతరం ఎంపీపీ పాఠశాలలో ఏర్పాటు చేసినా ఆదివాసి దినోత్సవ కార్యక్రమంలో ఆశ్రమం బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడకం రామారావు ఆధ్వర్యంలో సభ నిర్వహించడం జరిగింది. పలువురు ఆదివాసి నాయకులు మాట్లాడుతూ ఆదివాసి ప్రాంతంలో ఆదివాసులకు కేటాయించిన చట్టాలను హక్కులను ఆదివాసీలకే చెందేలా అధికారులు అమలు చేయాలన్నారు. రద్దు చేసిన నెంబర్ 3 జీవోను పునరుద్ధరణ చేసేలాగా ఆదివాసులంతా ఐక్యంగా పోరాడాలన్నారు. ఎండనక వాననక మండలంలోని అనునిత్యం కరెంటు సరఫరా చేస్తున్న లైన్మెన్లకు క్రాప్ జోన్ ఆగ్రో ఫారెస్ట్రీ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో పలువురు ఆదివాసీ నాయకులతో సన్మానించారు. పలువురు సీనియర్ సిటిజన్స్‌ను సన్మానించారు. ఆదివాసి సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు పలు పాఠశాలల నుండి విద్యార్థులు ప్రదర్శించారు. చివరిగా మండల డిప్యూటీ తహసిల్దార్ బాలాజీకి ఏజెన్సీ ప్రాంతంలో చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని మండల గిరిజన నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

సీలేరు : మండలంలోని సీలేరు, దారకొండలో శుక్రవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. కుమరంభీమ్ సంఘం ఆధ్వర్యంలో స్థానిక గిరిజన ఉద్యోగులు సంఘం కార్యాలయంలో ఆదివాసీ పతాకాన్ని

జెన్‌కో ఈఈ ప్రభాకరరావు ఎగురవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కుమరం భీమ్ సంఘం అధ్యక్ష, గౌరవ అధ్యక్షులు మనోజ్ కుమార్, ఆనంద్‌ల ఆధ్వర్యంలో గిరిజన విద్యార్థులు, గిరిజన సంఘాల నాయకులు ప్లకార్డులు, బ్యానర్లతో కార్యాలయం నుండి మార్కెట్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. మార్కెట్ సెంటర్‌లో మానవహారంగా ఏర్పడి గిరిజన సాంప్రదాయ నృత్యం థింసా నృత్యం ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుర్గో, ఎంపిటిసి పి.సాంబమూర్తి, జెన్‌కో ఇంజనీర్లు సురేష్, అనుదీప్, కాంగ్రెస్ నాయకులు కారే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన రాజ్యలక్ష్మి

విశాలాంధ్ర-హుకుంపేట : తహసీల్దార్‌గా రాజ్యలక్ష్మి హుకుంపే ట మండలం తహసీల్దార్ బి రాజ్యలక్ష్మి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో హుకుంపేట మండలంలో తహసీల్దార్గా విధులు నిర్వహించి ఎన్నికల సమయంలో విజయనగరం జిల్లాలో ఆర్డీవో కార్యాలయంలో ఏవోగా కేరలం తహసీల్దార్ బాదిలిపై వెళ్లారు అక్కడ విధులు నిర్వహించి బాధిలిపై మరల హుకుంపేటలో బాధ్యలు స్వీకరించారు. నూతన తహసీల్దార్గా రాజ్యలక్ష్మి మాట్లాడు తూ మండలంలో రెవేన్యూ సమస్యలు ,విద్యార్థులకు సర్టిఫికెట్లు, మంజూరు చేయటంలో ముందుం టానని తెలిపారు. అలాగే మండలంలో ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చిన ముఖ్యంగా భూసమస్యలు వచ్చిన తన వద్దకు వస్తే పరిష్కారానికై కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

మహిళా వైద్య నిపుణులు లేకపోవడమే మాతా శిశువుల మరణానికి కారణం

తెదేపా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు నాగభూషణం

విశాలాంధ్ర-చింతపల్లి : నిపుణులైన వైద్యాధికారి లేకపోవడమే మాతా శిశువుల మరణానికి కారణమని తెదేపా బీ సీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణం అన్నారు. శుక్ర వారం ఆయన మాట్లాడుతూ గూడెం కొత్త వీది మండలం రింతాడ పంచాయతీ ఊబ పొలం గ్రామానికి చెందిన వంతల పరిమళ అనే గర్భిణీ ప్రసవ వేదనతో అంబులెన్స్‌లో చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తీసుకురాగా, చింతపల్లి ఏరియా ఆసుపత్రిలో మహిళా వైద్య నిపుణులు (గైనకాలజిస్ట్) అందుబాటులో లేకపోవడంతో చింతపల్లి ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేసి అంబులెన్స్ లో నర్సీపట్నం తరలించగా, నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి వెళ్ళగానే అక్కడ వైద్యు నిపుణులు వైద్య పరీక్షలు చేయగా అప్పటికే గర్భస్థ శిశువు గర్భంలోనే చనిపోయిందని నిర్ధారించి, వారి వంతు కృషిచేసి మృత శిశువును డెలివరీ చేసి తల్లి కి ప్రాణహాని ఉందని మెరుగైన వైద్యం కొరకు విశాఖపట్నం కేజీహెచ్ కి తరలించగా ఐదు కిలోమీటర్ల దూరంలో కే జీ హెచ్ కు చేరుతుందని అనుకుంటున్న తరుణంలో గర్భిణి పరిమళ తుది శ్వాస విడిచిందని, ఈ తల్లి పిల్లల చావులకు ముఖ్య కారణం చింతపల్లి ఏరియా ఆసుపత్రి లో మహిళా వైద్య నిపుణులు (గైనకాలజిస్ట్) అందుబాటులో లేకపోవడమే మాతా శిశువుల మరణానికి కారణమని ఆయన ఆరోపించారు. మాతా శిశువుల మరణంతో గర్భిణి వంతల పరిమళ తల్లిదండ్రులు పాంగి బంగారం, భానుమతి, కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు.

గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేసిన ఎఎస్పీ

విశాలాంధ్ర-రాజవొమ్మంగి : ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా రంపచోడవరం ఎఎస్పీ జగదీష్ ఆదహల్లి మండలంలో దాకరయి గ్రామానికి ఆనుకొని ఉన్న కొండు జాతి గిరిజనలకు దుప్పట్లు, స్వీట్లు పంపిణీ చేశారు. చదుకునే విద్యార్థులకు నోట్స్, పెన్నాలు అందించారు, ఈ సందర్భంగా ఆయన వారితో మాట్లాడుతూ ఆదివాసీ దినోత్సం ప్రత్యేకతను వారికి వివరించారు. అలాగే గ్రామంలో ఎవరైనా చదుకోవడానికి ఇబ్బందులు పడుతుంటే పోలీసులకు తెలిజేయలని, చదువు పూర్తైన వారుంటే ప్రభుత్య ఉద్యోగాలకు ప్రయత్నించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ సన్యాసినాయుడు, రాజవొమ్మంగి ఎస్సై వెంకయ్య, జడ్డంగి ఎస్సై రఘునాదరావు పాల్గొన్నారు.

ఈ పంట నమోదు ప్రక్రియ రైతులకు వరం

మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-చింతపల్లి : ఈ పంట నమోదు ప్రక్రియ రైతులకు వరమని మండల వ్యవసాయ అధికారి బి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని అంజలి శనివారం, కిటుముల, అంజలం తదితర గ్రామాల్లో వ్యవసాయ పంటలను పరిశీలించిన ఆయన ఆ ప్రాంత రైతులకు ఈ పంట కార్యక్రమం వలన కలుగు ప్రయోజనాలను వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు ఈ పంట నమోదు చేసుకోవడం వలన ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలు, ఆ పథకాల లో వచ్చే రాయితీలు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

మేము సైతం..

- రక్తదాన ఉద్యమ కార్యక్రమాన్ని ప్రారంభం చేసిన కలెక్టర్ శ్యాంప్రసాద్
- రక్తదానం చేసిన కలెక్టర్, ఐటిడిఏ పిఓలు

విశాలాంధ్ర-పార్వతీపురం : జిల్లాలో రక్త కొరతను అధిగమించేందుకు మేము సైతం అంటూ రక్తదాన ఉద్యమంను జిల్లా కలెక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్ ప్రపంచ ఆదివాసీ దినోత్సవంరోజున శుక్రవారంనాడు జ్యోతి ప్రజ్వలనచేసి ప్రారంభం చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన రక్తదాన ఉద్యమంలో జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్,ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ సేతు మాధవన్ లు రక్తాన్ని దానం చేయగా,వారిస్ఫూర్తితో ఉద్యోగులు ముఖ్యంగా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఉద్యోగులు జిల్లా పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారి డా.ఎం.వి.ఆర్ కృష్ణాజి నేతృత్వంలో 65 మంది రక్త దానానికి పేర్లను నమోదు చేసుకుని ముందుకు వచ్చారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ స్థానిక రక్త డిమాండ్‌ను తీర్చడం, దీర్ఘకాలిక రక్త కొరతను పరిష్కరించడం, రక్తదానం యొక్క ప్రాముఖ్యత మరియు ప్రాణాలను రక్షించడంలో దాని ప్రభావంపై ప్రజలకు అవగాహన కల్పించడం, జిల్లాలో సాధారణ రక్తదాతల నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయడం ప్రధాన లక్ష్యంగా చేపట్టామన్నారు. అన్ని మండలాల్లో శిబిరాలు నిర్వహించేలా కార్యక్రమాన్ని రూపొందించామన్నారు. జిల్లాలో 50 రోజుల వ్యవధిలో మొదటి దశ పూర్తవుతుందని, వారం రోజుల నుంచి పది రోజుల వ్యవధిలో మండలాల్లో రక్తదాన శిబిరాలు నిర్వహించనున్నామని చెప్పారు. జిల్లాలో రక్తం కొరత ఉందని, ప్రత్యేకించి ప్రసవాలు, ప్రమాదాల సమయంలో కొన్ని సమయాల్లో చాలా అసౌకర్యానికి గురవుతున్నామని అన్నారు. రక్తాన్ని సేకరించేందుకు, అన్ని బ్లడ్ గ్రూపుల లభ్యతను చూడడానికి "మేము సైతం" ప్రారంభించామని అన్నారు. జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోబిక మాట్లాడుతూ మేము సైతం కార్యక్రమంలో రక్త దాతగా నమోదు చేసుకోవడానికి వెబ్ పోర్టల్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఒక్కో శిబిరంలో కనీసం 50 యూనిట్లు సేకరించాలని లక్ష్యంగా ఉన్నామని తెలిపారు. మండలంలో రక్తదాన శిబిరాలను సమన్వయం చేసేందుకు మండల స్థాయిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు (ఎంపీడీఓలు) నోడల్ అధికారులుగా వ్యవహరిస్తారని శోబిక చెప్పారు. కార్యక్రమానికి మండల స్థాయి షెడ్యూల్ తయారు చేసామని ఆమె అన్నారు. ఆగస్టు 12న గుమ్మలక్ష్మీపురంలో, ఆగస్టు 26న కురుపాంలో, సెప్టెంబర్ 5న పాలకొండలో, 15వ తేదీన సీతంపేటలో, 28వ తేదీన పాచిపెంటలో, అక్టోబర్ 2న వీరఘట్టంలో, 12వ తేదీన జియ్యమ్మవలసలో, 22వ తేదీన సీతానగరంలో, నవంబర్ 2న బలిజిపేటలో, 14వ తేదీన సాలూరులో, 26వ తేదీన భామినిలో, డిసెంబర్ 1న మక్కువలో, 10వ తేదీన కొమరాడలో, 24వ తేదీన గరుగుబిల్లిలో ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ఎస్. సేథు మాధవన్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.ఆర్.కృష్ణాజి, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా.బి. వాగ్దేవి, వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రాం అధికారి ఎం వినోద్, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా భూగర్భ జలాల శాఖ అధికారి ఎ రాజశేఖర రెడ్డి, సామాజిక కార్యకర్త టి శివ కేశవ రావు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలలా కబ్జాదారుడు.. అధికార పార్టీ మాజీ ఎంపీపీ

విశాలాంధ్ర-దుంబ్రిగూడ : దుంబ్రిగూడ మండల కేంద్రంలోని ఎటువంటి ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురి కావాలంటే అధికార అహంకార ఓ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీపీ పాత్ర ఉండవలసిందే. ఈ నేపథ్యంలోనే ఇక్కడి మండల కేంద్రంలోని ఒక కిలోమీటర్ దూరంలో ఉన్న చాపురాయి జలతరంగిని సమీపంలో ఉన్న నేషనల్ హైవే ఆర్ అండ్ బి గెడ్డ పోరంబోకు స్థలాన్ని ఆక్రమించుకొని దుకాణ సముదాయాన్ని నిర్మించుకుంటున్న దృశ్యమే దీనికి నిదర్శనమని మండల ప్రజలు అంటున్నారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమ దారుడు అక్రమంగా స్థలాన్ని ఆక్రమించుకొని దుకాణ సముదాయాన్ని నిర్మించుకునేందుకు పిల్లర్స్ ను వేశారు. నిబంధనలు కు విరుద్ధమని తెలిసిన గె డ్డ పోరంబోకు స్థలాన్ని ఆక్రమించుకొని దుకాణాలు నిర్మించుకుంటున్నారు. జాతీయ రహదారి కావడం పక్కనే చాపురాయి జలవిహారి ఉండడంతో కన్నేసిన ప్రభుత్వ స్థలాల కబ్జాదారుడు రెవెన్యూ, పంచాయితీ అధికారుల నుండి ఎటువంటి అనుమతులు లేకుండా దుకాణాలు నిర్మించుకునేందుకు పనులు ముమ్మరం చేసి ఉన్నారు. ప్రభుత్వ స్థలాల కబ్జా ప్రబుద్ధుడు గతంలోని ఎంపీపీగా చేశారు. అప్పట్లో దుంబ్రిగూడ ప్రధాన కేంద్రంలో ఆర్ అండ్ బి స్థలానికి అనుకొని ఉన్న ప్రభుత్వ మార్కెట్ యార్డ్ కూడా కొంత భాగాన్ని తన ఆ దీ, న ం లో నే ఇప్పటివరకు ఉంది. అలాగే షాపు రాయి దగ్గరలో ఉన్న ఫారెస్ట్ భూమి కూడా ఆక్రమించుకొని పిల్లర్స్ లతో నిర్మాణాలు చేపట్టి ఉన్నారు. ఓ ప్రధాన పార్టీలో సీనియర్ నాయ కుడుగా కొనసాగుతూ అధికారాన్ని తన చేతులు పెట్టుకొని ప్రభుత్వ స్థలాలు అక్రమణ చేయడంపై స్థానిక ప్రజలు ఆయనపై పలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ విషయంపై స్థానిక రెవిన్యూ ఎన్ఎక్స్పెక్టర్ ఆర్ ఐ హరిని విశాలాంధ్ర వివరణ కోరగా.. ప్రభుత్వ నిబంధన ప్రకారం ప్రభుత్వ స్థలాలను ఆక్రమించడం చట్ట విరుద్ధమని ఆర్ ఐ హరి తెలిపారు. స్థానికుల ఫిర్యాదుతో ఆక్రమణ స్థలాన్ని పరిశీలించామని తక్షణమే అక్రమ కట్టడాన్ని నిలుపుదల చేయాలని అక్రమ దారుడికి హుకుం జారీ చేసి నట్లు ఆయన తెలిపారు.

కేజీబీవీని సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జి

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని జోగంపేట కేజీబీవీ బాలికల విద్యాలయాన్ని శుక్రవారం సాయంత్రం బొబ్బిలి సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ ఎస్. అరుణశ్రీ సందర్శన చేశారు. పిల్లలకు న్యాయపరమైన అంశాలపై అవగాహన కల్పించారు. పిల్లలతో పలు అంశాలపై మాట్లాడారు. పాఠశాలలో వంటగదిని పరిశీలించి పిల్లలకు అందజేస్తున్న ఆహార పదార్థాలు గూర్చి ఆరా తీశారు. పిల్లలు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నతస్థానాలకు చేరుకోవాలని, తల్లిదండ్రుల లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలన్న ఆమెతోపాటు పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్య సిబ్బంది పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

విశాలాంధ్ర-సాలూరు : మండ లంలో కురుకూటి పంచాయతీ పరిధిలో ఉన్న వివాదాస్పద ఏఓబి సరిహద్దు గ్రామం మూలతాడి వలసలో శుక్రవారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గంజాయిభద్ర వాగులో ఓ మృతదేహాన్ని మూలతాడివలస గ్రామస్తులు గుర్తించి వీఆర్వోకి సమాచారం అందించారు. విఆర్వో పిర్యాదు మేరకు రూరల్ ఎస్సై ఎం.వెంకటరమణ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మృతదేహం గుర్తుపట్టలేని స్థితిలో ఉంది. మృతుడి వయస్సు 30 నుండి 35 సంవత్సరాల మధ్య ఉంటుందని భావిస్తున్నారు.రూరల్ ఎస్సై వెంకటరమణ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు.

కంటి వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-దేవీపట్నం: శ్రీరామకృష్ణమిషన్, రాజమహేంద్రవరం వారిచే రంపచోడవరం శివారు సిరిగిందలపాడులో గల రామ కృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్య శాల నందు ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం పరమ హంస యోగానంద నేత్రాలయ వేమగిరి వారిచే కంటి వైద్య శిబిరం నిర్వహించబడుతుందని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనందజి మహరాజ్ తెలిపారు, ఈ శిబిరంలో కంటి పరీక్షలు ఉచితంగా చేసి, అవసరమైన వారికి మందులు, కళ్ళ జోళ్లు, ఇవ్వనున్నట్లు స్వామీజీ తెలియ చేసారు. అలాగే కంటి ఆపరేషన్లు (కాటరాక్ట్) అవసరమైన వారికి పరమ హంస యోగానంద నేత్రలయ వేమగిరి, తరలించ నున్నట్లు స్వామీజీ తెలిపారు, కంటి ఆపరేషన్లు నిమిత్తం వచ్చు వారు తప్పనిసరిగా ఆధార్ కార్డు మరియు తెల్ల రేషన్ కార్డు తీసుకుని రావలెను, ఈఅవకాశాన్ని రోగులు సద్వినియోగ పరచుకోవాలని స్వామీజి తెలిపారు, సామాన్య రోగములు కూడ చూడబడును అని స్వామీజి తెలిపారు. ఈ అవకాశాన్ని రోగులు సద్వినియోగ పరుచుకోవాలని స్వామీజీ తెలిపారు.

మార్గమధ్యలోనే గర్భిణీకి ప్రసవం

విశాలాంధ్ర-మక్కువ : మన్యం జిల్లా మండలంలో షెడ్యూల్డ్ గిరిజన గ్రామం వీరమానీ లో ఓ గర్భిణీకి ప్రసవ నొప్పులు ప్రారంభ మయ్యాయి. సుమారు 16 కిలోమీటర్ల దూరంలో ఉన్న అక్కడ నుండి 10 కిలోమీటర్లు మోటారు బైకుపై తీసుకువెళుతుండగా, మార్గమధ్యంలో పీడరంబురల్స్ ఎదురురావడంతో గర్భిణీని అందులో ఎక్కించారు. మరో 5 కిలోమీటర్లు దూరంలో ఆసుపత్రికి చేరుద్దామన్న ముందే అంబులెన్స్‌లో డెలివరీ కావలసిన దుస్థితి ఏర్పడింది. సంబర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. శుక్రవారం సంబర పంచాయతీ వీరమాని షెడ్యూల్డ్ గ్రామానికి చెందిన చౌడిపల్లి ఉత్తర భార్య బుల్లి గర్భవతి కావడంతో ఉదయం పురిటినొప్పులు ప్రారంభమయ్యాయి. దీంతో భర్త ఉత్తర అంబులెన్స్‌లకు ఫోన్ చేస్తున్నప్పటికీ ఆలస్యం కావడంతో ఇంటి నుండి డోలితో నంద గ్రామానికి తీసుకువచ్చి అక్కడనుంచి వాహనాలు లేకపోవడంతో మోటార్ బైక్ సహాయంతో పెద్దవలస గ్రామం వరకు తీసుకువెళ్లారు. అక్కడకు పీడర అంబులెన్స్ రావడంతో గర్భిణీని ఎక్కించారు. కొద్దిదూరంవెళ్ళాక అంబులెన్స్ మగబిడ్డకు జన్మనిచ్చింది. ప్రస్తుతం సంబర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉన్నట్లు డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు.

సికిల్‌సెల్ ఎనిమియాపై అవగాహన

విశాలాంధ్ర-సీలేరు : జీకేవీధి మండలం సీలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో శుక్రవారం స్థానిక వైద్యాధికార్లు మస్తాన్‌వల్లీ, సౌమ్యల ఆధ్వర్యంలో సికిల్ సెల్ ఎనిమియాపై విద్యార్థులకు, స్థానిక ప్రజలకు పాడేరు ఐటిడిఏ నుంచి వచ్చిన కళాజాత బృందంచే బుర్ర కథ ప్రదర్శన రూపంలో అవగాహన కల్పించారు. స్థానిక బాలికల ఆశ్రమ పాఠశాల, బాలుర గురుకుల పాఠశాల, స్థానిక యూనియన్ బ్యాంక్ ఆవరణలో కళాజాత బృందం ఈ ప్రదర్శనలు చేసి సికిల్ సెల్ ఎనిమియాపై అవగాహన కల్పించారు. అలాగే మలేరియా, డెంగ్యూ, జ్వరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎస్ త్రినాధ్ పాల్గొన్నారు.

గిరిజన పండగకు గిరిజన నాయకులను పిలవకపోవడం సరికాదు

- ప్రభుత్వ తీరుపై మాజీ ఉపముఖ్యమంత్రి రాజన్నదొర అసంతృప్తి
- విమర్శ కాదు... విన్నవించుకుంటున్నాం...

విశాలాంధ్ర-సాలూరు : ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా మండలంలో తోణాం గ్రామంలో గిరిజన బాలుర ఆశ్రమపాఠశాల ఆవరణలో శుక్రవారం ఆదివాసీ దినోత్సవ వేడుకలు తోణాం సర్పంచ్ ముువ్వల.ఆదయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.గిరిజన సర్పంచ్ లు,ఎంపిటిసిల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకకు మాజీ ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర ముఖ్య అతిధిగా హాజరయ్యారు.తొలుత గిరిజన సాంప్రదాయ డప్పు వాయిద్యాలతో పాటు, కోలాటం, ధింసా నృత్యాలతో రాజన్నదొర కు గిరిజనులు ఘన స్వాగతం పలికారు. అనంతరం గిరిజన విద్యార్థులతో గిరిజన సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేలా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు.అనంతరం రాజన్నదొర మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న గిరిజనులకు పండగరోజు అన్నారు.ప్రతీ ఏటా ఆగస్ట్ 9 న ప్రభుత్వం తరుపున నిర్వహించే ఆదివాసీ దినోత్సవ వేడుకలకు గిరిజన నాయకులను పిలిచి రాజకీయాలకు అతీతంగా పండగ నిర్వహించుకునే ఆనవాయితీ ఉందన్నారు. గత ప్రభుత్వం హయాంలో ఈవిధంగానే సాలూరు లో ఘనంగా నిర్వహించామన్నారు.ఆదివాసీ వేడుకులకు నాడు ప్రతిపక్షంలో మాజీ ఎమ్మెల్సీ స్థానంలో ఉన్న నేటి గిరిజన సంక్షేమ శాఖామంత్రి గుమ్మిడి సంధ్యారాణిని అహ్వానించామన్నారు. అటువంటి పండుగకు గిరిజన ప్రజాప్రతినిధులను, మాజీ ప్రజాప్రతినిధులను, నాయకులకు ప్రభుత్వం నుండి పిలుపురాకపోవడం శోచనీయమన్నారు.గిరిజన నాయకులను పిలవవద్దని అధికారులకు ఎవరైనా సూచించారా అని ప్రశ్నించారు. గిరిజన సమస్యలను పరిష్కారం చూపేందుకు పాలక ప్రభుత్వం శ్రద్ధ కనబరచాలన్నారు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన షెడ్యూల్డ్ గ్రామాల గుర్తింపు, జిఓ నంబర్ 3 అమలు, బోయ, వాల్మీకి, బెంతు ఒరియా కులాల వారిని ఎస్టీ జాబితాలో చేర్చుతూ అసెంబ్లీ లో చేసిన తీర్మానం రద్దుచేయడం తదితర కార్యక్రమాలు త్వరితగతిన అమలు చేయాలన్నారు. గత ప్రభుత్వం 22 వేల కోట్ల రూపాయలు గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కోసం ఖర్చుచేస్తే 2014-19 వరకు అధికారంలో ఉన్న తెదేపా నాడు కేవలం 12 వేల కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చుచేసిందన్నారు. పోడు వ్యవసాయం చేసే గిరిజనులకు గత ఐదేళ్లలో 2224 కోట్ల రూపాయలు రైతు భరోసా కింద అందజేశామన్నారు. ఈ సీజన్‌లో గిరిజన రైతులకు భరోసా కల్పించడంలో ప్రస్తుత ప్రభుత్వం విఫలమైందన్నారు.ఈ విషయాన్ని గిరిజన సంక్షేమ శాఖామంత్రి ఆలోచించి రైతు భరోసా గిరిజనులకు అందేలా కృషిచేయాలన్నారు.గత ప్రభుత్వం హయాంలో మంజూరు అయిన పనులను పూర్తి చెయ్యాలన్నారు. పాలక పార్టీలు మారిన ప్రభుత్వం అనేది నిరంతర ప్రక్రియ కాబట్టి ఏ ప్రభుత్వం అధికారం లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చెయ్యాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఒక లక్ష యాభై ఏడు వేల మంది గిరిజనులకు 3 లక్షల ఎకరాలకు పైగా భూమి పంపిణీ చేపట్టారన్నారు. ముఖ్యంగా గిరిజన యూనివర్శిటీని గిరిజన నియోజకవర్గం అయిన సాలూరు నియోజకవర్గం లోనే ఏర్పాటు చేయాలన్నారు. మెంటాడ మారితే సాలూరు, పాచిపెంటలో నిర్మాణం చేపట్టాలి తప్ప కొత్తవలస, రెల్లి లాంటి మైదాన ప్రాంతాలకు తరలిస్తే ఉద్యమిస్తామన్నారు. గతంలో గిరిజన ఉద్యమాలు నడిపిన మల్లుదొర, అల్లూరి, బిర్సాముండా, కొమరభీం స్ఫూర్తితో గిరిజన హక్కులకోసం నిరంతరం తాను పోరాడుతానని ఏ ఒక్కరూ అధైర్యపడవద్దని అందరికీ అండగా ఉంటానని పేర్కొన్నారు. అనంతరం గిరిజన ప్రజాప్రతినిధులు రాజన్నదొరను పూలమాల, దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వైకాపా నాయకులు దండి శ్రీను, సువ్వాడ రామకృష్ణ, సాంబ, నెమలిపిట్ట కళ్యాణ్, పొట్నూరు రమణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామా షుగర్ కేన్ సొసైటీ చైర్మన్‌గా సబ్బాన శ్రీనివాసరావు ఎన్నిక

విశాలాంధ్ర-సీతానగరం : శ్రీరామ షుగర్ కేన్ సోసిటీ ఎన్నికలు శుక్రవారం బొబ్బిలిలో నిర్వహించారు. బొబ్బిలి, పార్వతీపురం శాసనసభ్యులు బేబీనాయన, బోనెల విజయ్ చంద్రల ఆశీస్సులతో చైర్మన్‌గా సబ్బాన శ్రీనివాసరావు (అప్పయ్యపేట) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్‌గా బేతనపల్లి సత్యం, డైరెక్టర్లుగా సాల హరిగోపాల్, బొన్నాడ శ్రీరాములునాయుడు, బలగ శ్రీనివాసరావులను నియమించారు. వారంతా తమకు అవకాశం ఇచ్చి బొబ్బిలి పార్వతీపురం ఎమ్మెల్యేలు బేబీ నాయన విజయ్ చంద్రలకు కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్ శ్రీనివాసరావు, డైరెక్టర్ హరిగోపాల్, శ్రీరాములునాయుడు, శ్రీనివాసరావులను టిడిపి నాయకులు దామినేని భానుప్రసాద్, పెంట సత్యంనాయుడు, రౌతు వేణుగోపాలనాయుడు, జొన్నాడతేరేజమ్మ, కంకణాలపల్లి అరవింద్ కుమార్, బుడితి శ్రీనివాసరావు, సబ్బాన శ్రీనివాసరావు, తెంటు వెంకట అప్పలనాయుడు, ఉడమల సూర్యనారాయణ, ఏగిరెడ్డిభాస్కరరావు, కొట్నాన రామకృష్ణ రెడ్డి సింహాచలంనాయుడు, సోమిరెడ్డి రమేష్, నాగభూషణరావు, వంజరాపుగుంప స్వామినాయుడు, , మూడడ్ల వెంకటనాయుడు, వాకాడ పారినాయుడు, గాజాపు తాతబాబు, బర్ల వెంకటరమణ, గొట్టాపు మంగమ్మ అప్పారావు, తెంటు రామారావు, మరడాన గౌరునాయుడు, తేలుచంద్రశేఖర్, పెంట సురేష్, తేలుతిరుపతి, బొన్నాడ సత్యనారాయణ, ఇజ్జాడ రాంబాబు, సబ్బాన జగన్నాథం, మర్రాపు శంకరరావు, కళ్యాణ బలరాం, పూడి శ్రీరాములునాయుడు, పరిసినాయుడు, యాళ్ల రామినాయుడు, కండ్యాన రవీంద్రనాయుడు, బలగ ధనంజయనాయుడు, బూరాడ చిరంజీవి, బొమ్మినాయినిలక్ష్మణరావు, బోను శ్రీనివాసరావు, చింతాడ సత్యనారాయణ, మీసాల వెంకటరమణ, సూరిబాబు, ఎస్.సతీష్, సాయి, జక్కుపకీరునాయుడు, మర్రాపు సత్యనారాయణ, తాన్న సత్యనారాయణ బొంగు సురేష్, మర్రాపు యోగేశ్వరరావు, తాన్న గుంపస్వామి, కర్రిశంకరరావు తదితరులు అభినందనలు తెలిపారు.

ఘనంగా పసుమర్తి వెంకటప్రసాద్ వివాహ వార్షికోత్సవం

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం లయన్స్ క్లబ్ సెక్రటరీ, పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, సెవెన్ హిల్స్ ఆటో మొబైల్స్ (హీరో షోరూం) ప్రోప్రయిటర్ పసుమర్తి వెంకట ప్రసాద్ (బుజ్జి) వివాహ వార్షికోత్సవంను గురువారం కుటుంబ సభ్యులు, లయన్స్ క్లబ్ సభ్యుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా పసుమర్తి వెంకట ప్రసాద్, మాధవి దంపతులు లయన్స్ క్లబ్ వారి అక్షయ పాత్ర ద్వారా పార్వతీపురం జిల్లా ఆసుపత్రిలోని గర్భిణీలకు, రోగుల సహాయకులకు సుమారు 100మందికి మధ్యాహ్నం అన్నదానం చేశారు. అందరూ ఆ దంపతులకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు బి.ఎన్.బి రావు, గొర్లి అప్పలరాజు, కె. దుర్గమ్మ, ఎస్. చంద్ర తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామా షుగర్ కేన్ సొసైటీ చైర్మన్, సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పార్వతీపురం : శ్రీరామ షుగర్ కేన్ సోసైటీ చైర్మన్‌గా ఎన్నికైన సబ్బాన శ్రీనివాసరావు, డైరెక్టర్లుగా ఎన్నికైన సాల హరిగోపాల్, బొన్నాడ శ్రీరాములునాయుడు, బలగ శ్రీనివాసరావులను పార్వతీపురం ఎంఎల్ఏ విజయ్‌చంద్ర తన క్యాంప్ కార్యాలయంలో దుశ్శాలువా కప్పి అభినందించారు. వారుకూడా ఎంఎల్ఏ విజయ్ చంద్రకు ధన్యవాదాలు తెలిపారు. తమకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తామని ఎమ్మెల్యేకు మాటిచ్చారు. ఈకార్యక్రమంలో పెదభోగిలి పంచాయతీకి చెందిన జొన్నాడ తేరేజమ్మ, అరవింద్ కుమార్, బుడితి శ్రీనివాసరావు, చింతాడ సత్యనారాయణ, సబ్బాన శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రావణ శుక్రవారం పూజలు

విశాలాంధ్ర-సీతానగరం : స్థానిక శ్రీలక్ష్మి నరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో శ్రావణ శుక్రవారం సంధర్భంగా శ్రీలక్ష్మి దేవికి కుంకుమ పూజ చేసినట్లు అర్చకులు పీసపాటి శ్రీనివాసాచార్యులు, రామానుజాచార్యులు, మురారిలు తెలిపారు. శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలోఉన్న మహాలక్ష్మి ఆలయం వద్ద నిర్వహించిన పూజలలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని పూజలు చేశారు. శ్రావణ మాసంలో ప్రతీశుక్రవారంనాడు కార్యక్రమాన్ని చేయడం జరుగుతుంది అన్నారు. ఇదిలా ఉండగా లచ్చయ్యపేటలోని ఎన్సిఎస్ చక్కెర కర్మాగారం ఆవరణలో గల రాజ్యలక్ష్మి అమ్మవారికి కూడా ప్రతి శుక్రవారం లక్ష్మీ సహస్రనామ కుంకుమార్చన కార్యక్రమం జరుగునని అర్చకులు శ్రీనివాసాచార్యులు, పవన్ ఆచార్యులు తెలిపారు. వివరాలకు 919440982151, 919676765191సెల్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

హక్కుల సాధనకై ఆదివాసీలంతా సిద్ధం కావాలి : గిరిజన సంఘం

విశాలాంధ్ర-హుకుంపేట : ప్రపంచ ఆదివాసి దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం గిరిజన సంఘం ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా పెట్రోల్ బంక్ నుంచి కామాయపేట జంక్షన్ వద్ద సంస్కృతి సాంప్రదాయా డప్పు వాయిద్యాలతో దింసా నృత్యాలతో అలరించి గిరిజనులతో ర్యాలీ చేపట్టారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు యొక్క ప్రదర్శన చేపట్టారు. ముందుగా స్వతంత్ర సమరయోధులు మన్యం పోరాట వీరులు మర్రి కామయ్య, అల్లూరి సీతారామరాజు విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించి గిరిజన సంఘం జెండాను ఆవిష్కరించారు. గిరిజన విద్యార్థులచే ప్రత్యేక నృత్యాలు అలరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభ ఉద్దేశించి గిరిజన సంఘం నాయకులు మాట్లాడాతూ. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న 1/ 70చట్టం, పీసా, అటవీ హక్కుల సంపదలు రక్షణకై ఆదివా సులందరూ ఐక్య పోరాటం చేయా లన్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా మన యొక్క హక్కులు చట్టాలకై పోరాటానికి ఆదివాసులందరూ సిద్ధం కావాలని సభలు తీర్మానం జరిగిందన్నారు. నిరుద్యోగ యువతకు ప్రభుత్వం వెంటనే స్పెషల్ డిఎస్సి ప్రకటించా లని ఆయన డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో మౌలిక సదుపా యాలు కల్పనకై అభివృద్ధికై ప్రభుత్వం దృష్టి సారించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు సింహాచలం, గిరిజన సంఘం అధ్యక్షులు సోమన ,కార్యదర్శి వి.లక్ష్మణరావు అప్పలకొండ పాడల్, అప్పారావు కృష్ణమూర్తి, నూకరాజు, పంచాయతీ విఆర్ఓ, ధనసాని కొండబాబు, వెలుగు సిసి నాగేశ్వరరావు సచివాలయంలో సిబ్బంది మహిళలు ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు.